క్లుప్తంగా

మంత్రి సీతక్కకు సన్మానం



మంత్రి సీతక్కను సత్కరిస్తున్న నాయకులు

జనగామ: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)ను సోమవారం జనగామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు.

'పల్లా'ను కలిసిన అంగన్‌వాడీలు



పల్లాను సన్మానిస్తున్న అంగన్‌వాడీలు

జనగామ: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని నియోజకవర్గంలోని అంగన్‌వాడీ టీచర్లు జనగామ మండలం యశ్వంతాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన యువజన నాయకుడు



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ఉల్లెంగుల సందీప్ యశ్వంతాపూర్ బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

కడియం శ్రీహరిని కలిసిన నాయకులు



జఫర్‌గఢ్: హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్టేషన్‌ఘన్‌పూర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌లు పొన్నాల జ్యోతి నాగరాజు, తాటికాయల అశోక్, ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పెండ్లి స్వామి, ఎర్ర నరేష్, కుమార్, రాజ్‌కుమార్, మేర్గు రమేష్ ఉన్నారు.

నేడు మధుమేహ పరీక్ష వైద్యశిబిరం

జనగామ: ప్రముఖ సంఘ సేవకుడు, లయన్స్ పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ 75వ పుట్టిన రోజు పురస్కరించుకుని క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యాన నేడు (మంగళవారం) పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు క్లబ్ అధ్యక్షుడు భాష్యం రఘు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్ది వసంత మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి పెద్ది నవీన్ గౌడ్ సౌజన్యంతో ఉదయం 7 గంటలకు బస్టాండ్ సమీపంలోని శ్రీనివాస నర్సింగ్ హోం ఆవరణలో ఉచిత మధుమేహ పరీక్ష శిబిరం, 8.45కు చంపక్‌హిల్స్ మాతా శిశు సంక్షేమ ఆస్పత్రిలో అన్న ప్రసాద వితరణ, వనపర్తి స్టేజీ వద్ద లయన్స్ బస్ షెల్టర్ శుద్ధీకరణ, వికాస్ ఫార్మసీ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బచ్చన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచుతూ, మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం సౌకర్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కల్పించారన్నారు. అలాగే మరో నాలుగు గ్యారంటీలను కూడా త్వరలోనే అమలు చేస్తారని చెప్పారు. నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన వారాల రమేశ్

రఘునాథపల్లి: బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ సోమవారం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్ యోగక్షేమాలపై కేటీఆర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు



జనగామ: శివాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు



పాలకుర్తి టౌన్: సోమేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు

జనగామ: కార్తీక పర్వదినం చివరి సోమవారం పురస్కరించుకుని జిల్లాలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. భక్తుల హరహర ధ్వానాలతో పులకించి పోయాయి. తెల్లవారు జాము 4.30 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. శివలింగంపై అభిషేకాలు చేసి భక్తిని చాటుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, మనసులో కోర్కెలు కోరుకున్నారు. అన్ని ఆలయాల్లో రాత్రి లక్ష దీపార్చన చేశారు. జనగామ పట్టణం పాతబీటుబజారు రామలింగేశ్వర, మండలంలోని చీటకో డూరు పంచకోసు రామలింగేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.

భక్తులతో పోటెత్తిన సోమేశ్వర ఆలయం

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు



జనగామలో..

స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా సోమేశ్వరస్వామి మాస కల్యాణం..

పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో చండికా అమ్మవారి ఆలయంలో చండికాసమేత సోమేశ్వర స్వామి వారికి మాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణ మధ్య మహా వైభోవోపేతంగా కల్యానం జరిగింది. కల్యాణత్సోవంలో భక్తులు పాల్గొని కనులార తిలకించి తరించారు.

శివనామస్మరణతో మార్మోగిన సిద్దులు గుట్ట

బచ్చన్నపేట: ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన మండలంలోని కొడవటూర్ స్వయంభూ సిద్ధేశ్వరాలయం కార్తీకమాస చివరి సోమవారం శివనామ స్మరణతో మార్మోగింది. పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాగంణంలో మహిళలు కార్తీక దీపాలను వెలిగించి సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ అన్ని ఏర్పాట్లను చేశారు. ఆలయ ప్రధాన పూజారి ఓం నమ శివాయ, సదాశివుడు, మహాశివుడు, ఆంజనేయులు, సంఘమేశ్వర్, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



సోమేశ్వరస్వామికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



బచ్చన్నపేట: సిద్ధేశ్వరాలయంలో పూజ చేస్తున్న భక్తులు,



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

'డబుల్ బెడ్రూం'ల స్వాధీనం

● అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు

తరిగొప్పుల: డబుల్ బెడ్రూంల పంపిణీలో అధికారులు తీవ్ర జాప్యం చేయడంతో లబ్ధిదారులే స్వాధీనం చేసుకుంటున్నారు. మండల పరిధి అక్కరాజుపల్లిలో నిర్మించిన 30 డబుల్ బెడ్రూం ఇళ్లలోకి లబ్ధిదారులు వారం రోజుల క్రితం చేరారు. ఇటీవల తుపాను కారణంగా శిథిలావస్థకు చేరుకున్న పాత ఇళ్లలో ఉండలేని పరిస్థితి. దీంతో చేసిది లేక డబుల్ బెడ్రూం ఇళ్లలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, గ్రామసభల్లో అర్హుల జాబితా ప్రకటించి రోజులు నెలలు గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, డబుల్ ఇళ్లు కేటాయించాలని కోరారు.



అక్కరాజుపల్లిలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లు

పొరుగింటిలో నిద్రిస్తున్నా..

మా ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వానా కాలంలో ఇంట్లో ఉండలేని పరిస్థితి. ఎప్పుడు కూలిపోతుందో.. ఎటునుంచి ఏ పాము వస్తుందోననే భయం. పొరుగింటిలో నిద్రిస్తున్నాను. డబుల్ బెడ్రూంలు ఎప్పుడు పంపిణీ చేస్తారా అని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నాను. తొందరగా ఇప్పించండి.



\- మంచినీళ్ల రాణి, లబ్ధిదారు

రాష్ట్రస్థాయి పోటీలకు ముత్తారం విద్యార్థిని ఎంపిక

పాలకుర్తి: ఈ నెల 12 నుంచి 15 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముత్తారం జెడ్పీఎస్ పాఠశాలకు చెందిన స్పందన ఎంపికైనట్లు పీఈటీ సీహెచ్ యాదగిరి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముత్తారం పాఠశాలకు చెందిన జి. స్పందన జిల్లా స్థాయి ఎంపికలో ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని చెప్పారు.



స్పందన

చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ కోసం వినతి



దేవరుప్పుల: వచ్చే అసెంబ్లీ నాటికి జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ కోసం పాటుపడాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్‌కు ఓబీసీ రాష్ట నాయకుడు కొమ్ము సాయి వినతి పత్రం అందజేశారు. సోమవారం న్యూ ఢిల్లీలోని ఏఐసీసీ భవన్ ఆయనతోపాటు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేష్ లిలోతియాను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించినట్లు తెలిపారు.

రేపు సంపత్‌రెడ్డి సంతాప సభ

చిల్పూరు: ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి సంతాప సభ ఈనెల 13 (బుధవారం) రాజవరంలో నిర్వహించనున్నట్లు ఘన్‌పూర్, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాజవరంలో సోమవారం బాధిత కుటుంబీకులను వారు పరామర్శించి మాట్లాడారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంతాప సభకు ప్రతీ ఒక్కరు తరలివచ్చి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.

పాగాల సేవలు మరువలేనివి..

ఇటీవల మృతి చెందిన జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మండలానికి చేసిన సేవలు మరువలేనివని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు, అధికారులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత అధ్యక్షతన నిర్వహించారు. సభను ప్రారంభించాలని ఎంపీడీఓ వులుగు వేణుగోపాల్‌రెడ్డి సభ్యులను కోరగా ఎంపీటీసీలు కుమార్, సాదం నర్సింహులు, లలితదేవి, సర్పంచ్‌లు రాజ్‌కుమార్, తిరుమలలు ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డికి నివాళులర్పించి సభను వాయిదా వేయాలని కోరారు. దీంతో ఎంపీపీ సరిత ఆదేశానుసారం సభ్యులు, అధికారులు చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో అధికారులు శ్రీనివాస్, మోహన్‌రావు, ఫ్లోరెన్స్, భూక్య రజిత, చంద్రన్‌కుమార్, ఈద రమేష్, దూలమ్మ, సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సంపత్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు, అధికారులు

పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడిగా కాలేబు



లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి బైబిల్ బిలివర్స్ ఆఫ్ ఇండియా చర్చిలో సోమవారం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్టర్ల సంఘం అధ్యక్ష ఎన్నికలో రామగల్ల కాలేబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా మధు



మండల కేంద్రానికి చెందిన బొట్ల మధును యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు చీటకోరు సంపత్ సోమవారం నియామక పత్రాన్ని మధుకు అందజేశారు. కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మధును యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ విజ యమనోహర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనిల్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా పనిచేస్తుందని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అన్ని వర్గాల ప్రజలు విశ్వసించారని, సబ్బండ వర్గాల సహకారంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన ఏఐసీసీ నాయకులు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మారని, సకల జనులు కాంగ్రెస్‌ను ఆదరించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయగానే ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మీ, రూ.10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ రెండు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేశారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరిగేలా సీఎం మిగిలిన గ్యారంటీల అమలు చేస్తారని పేర్కొన్నారు. ప్రధానంగా నిరుపేదలు, దళితులు, బడుగు, బలహీన వర్గాలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పనిచేయనుందన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుర్రం యాదగిరి, మీదికొండ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు, బొందయ్య, మహేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మారపాక రవి

పోలీసు కిష్టయ్య విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఎన్నిక

పాలకుర్తి: తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన పోలీసు కిష్టయ్య స్మారకార్థం విగ్రహాన్ని పాలకుర్తిలో ఏర్పాటు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో కమిటీ సమన్వయ కర్తగా మామిండ్ల రమేష్‌రాజా, గౌరవ అధ్యక్షుడిగా జీడి శోభన్‌బాబు, అధ్యక్షుడిగా దుంపలి సంపత్, ఉపాధ్యక్షుడిగా జీడి మనోహర్, ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల యాకయ్య(ఫోనిక్స్) సహాయ కార్యదర్శిగా మామిండ్ల శోభన్‌బాబు, కోశాధికారిగా రేగుల కృష్ణ, గౌరవ సలహాదారులుగా దాసరి మధు, దేశబోయిన అశోక్, దేశబోయిన న ర్సయ్య, తరాల చంద్రబాబు, మామిండ్ల లక్ష్మణ్, దాసరి యాకయ్య, (జర్నలిస్టు), మామిండ్ల సోమ య్య(ఎంఎస్), సోషల్ మీడియాకు జీడి నిరంజన్, దేశబోయిన ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం



ఇప్పగూడెంలో వరిసాగు కోసం సిద్ధం చేసిన పొలం



వరిసాగు పనుల్లో రైతు

● వరిసాగు పనుల్లో అన్నదాతలు బిజీ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రైతులు యాసంగి వరిసాగు పనులను సన్నద్ధం అవుతున్నారు. వానాకాలంలో వర్షాలు భారీగా కురవడంతో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీరు సమృద్ధిగా ఉండటంతో యాసంగి సాగుకోసం రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో రైతులు నార్లు పోసేందుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో రైతులు ఇప్పటికే నార్లు పోసుకుని నాట్లు వేసేందుకు సన్నద్ధమయ్యారు. ఉదయమే రైతులు పొలాల వద్ద పనుల్లో నిమగ్నం అవుతుండగా గ్రామాల్లో యాసంగిసాగు సందడి కనిపిస్తోంది. దుక్కులు దున్నడం, పొలాలు చేయడం, నార్లు పోసే పనుల్లో రైతులు బిజీగా కనిపిస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో పంటలు కోతలకు వచ్చిన సమయంలో అకాల వర్షాలు, వడగండ్ల వానతో రైతులు నష్టపోయారు. దాంతో ఈ సీజన్‌లో రైతులు ముందస్తుగానే నార్లు పోసుకుంటున్నారు. గత ఏడాది యాసంగిలో మండలంలోని 16,750 ఎకరాల్లో వరిసాగు చేశారు. చెరువులు, కుంటల్లో నీరు సమృద్ధిగా ఉండటంతో అధికశాతం రైతులు వరిసాగు వైపు మొగ్గు చూపుతున్నారు. దాంతో ఈ సీజన్‌లో వరిసాగు పెరిగే అవకాశం ఉంది. దాదాపు 18వేల పైచిలుకు ఎకరాలలో వరకు సాగు అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

విత్తనషాపుల వద్ద సందడి

యాసంగి సాగు పనులు ఊపందుకోవడంతో డివిజన్ కేంద్రంలోని ఫర్టిలైజర్‌షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. విత్తనాలను కొనుగోలు చేసేందుకు గ్రామాల నుంచి రైతులు ఘన్‌పూర్‌కు వస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విత్తనాలపై అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. కాగా ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు విక్రయించకుండా సంబంధిత అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనా విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, తమ సలహాలు, సూచనలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

'తొలిమెట్టు'తో విద్యార్థుల అభ్యున్నతి

దేవరుప్పుల/లింగాలఘణపురం: విద్యార్థుల అభ్యున్నతికి 'తొలిమెట్టు' కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. సోమవారం దేవరుప్పుల, లింగాలఘణపురం మండలాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బొమ్మెర శ్రీనివాస్, డీసీఈబీ సహాయ కార్యదర్శి మెరుగు రామరాజుతో కలిసి సందర్శించారు. విద్యార్థుల ఉన్నతికి చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం తీరును పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలుకు ఈనెల 12 నుంచి జనవరి 11 వరకు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అన్ని పాఠశాలల్లో అకడమిక్ బబుల్ అమలు చేయాలని సూచించారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభ్యసన ఫలితాల సాధనపై దృష్టి పెట్టాలని చెప్పారు. యాప్‌లో నెలవారీ విద్యార్థి పనితీరును అప్‌లోడ్ చేస్తూ హెచ్ఎం, ఉపాధ్యాయుల నెలవారీ స్వీయ అంచనాలు చూసుకోవాలని పేర్కొన్నారు. ఆయా మండలాల నోడల్ అధికారులు ఉపేందర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ రాము

వీరాచలుడి సన్నిధిలో 'సుద్దాల' దంపతులు



లింగాలఘణపురం: ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ దంపతులు సోమవారం జీడికల్ వీరాచల శ్రీరామ చంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం పూజారులు ఆలయ ప్రత్యేకతను వివరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ: లింగాలఘనపురం మండలం కళ్లెం ఉన్నత పాఠశాల 2000–01 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు పట్టణంలోని హరిహర బాంకెట్ హాల్‌లో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులకు పాదాభివందనం చేసి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, టి.ఐలయ్య, బద్రుద్దీన్, ఐలయ్య, సుకుమారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



స్టేషన్‌ఘన్‌పూర్: పరామర్శిస్తున్న సర్పంచ్ సారంగపాణి

బచ్చన్నపేట: జిల్లా కేంద్రంలో ఓ దినపత్రికలో పని చేస్తున్న జర్నలిస్టు తల్లి శేషత్వం అనసూర్య మండల కేంద్రంలో సోమవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు బక్క నాగరాజుయాదవ్, గద్దల నర్సింగారావు, జల్లి సిద్ధయ్య, నిమ్మతి మహేందర్‌రెడ్డి, పూర్ణచందర్, గుర్రపు బాల్‌రాజు, చెంద్రారెడ్డి, షబ్బీర్, భిక్షపతి ఉన్నారు.

సంతాపం..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లులో భాస్కుల నాగభూషణం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ పోగుల సారంగపాణి సోమవారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, వార్డు సభ్యుడు భాస్కుల విక్రమ్, సీపీఐ గాండ్ల అజయ్, రాజ్‌మహ్మద్, భాస్కుల సమ్మయ్య, పొన్న రాజేష్ ఉన్నారు.

ఘన్‌పూర్‌లో...

స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన ఎడునూరి మల్లయ్య ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా ఎంపీటీసీ సభ్యుడు గన్ను నర్సింహులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపి బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: రామరాయనిబంగ్లా గ్రామానికి చెందిన కలుకూరి లక్ష్మీనర్సమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. కాగా సర్పంచ్ బక్క యాదగిరి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఉప సర్పంచ్ మారబోయిన మమతసుధీర్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.